

క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న కేటీఆర్, మాజీ ఎమ్మెల్యేలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు శుభాకాంక్షలు

పెద్దపల్లి/గోదావరిఖని/జూలపల్లి, జనవరి4: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధూకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్‌ను హైదరాబాద్‌లో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. రఘువీర్‌సింగ్ ప్రత్యేకంగా తయారు చేయించిన 2025-క్యాలెండర్లను కేటీఆర్ విడుదల చేశారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తోపాటు రఘువీర్‌సింగ్ తన 'నేనున్నా' స్వచ్ఛంద సేవా సంస్థ తరపున జూలపల్లి మండలంలో చేసిన సేవా కార్యక్రమాలను జోడించి ఆకర్షనీయంగా క్యాలెండర్లు రూపొందించారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, పలువురు బీఆర్ఎస్ నాయకులున్నారు.

అల్ఫోర్స్‌లో వైభవంగా సంక్రాంతి సంబురాలు

హరిదాసులకు ధాన్యం పోస్తున్న అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి

సుల్తానాబాద్, జనవరి 4: సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి మాట్లాడారు. మన సంస్కృతీసంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు, పల్లెటూరి వాతవరణం, చేద బావి, పిండివంటలు, గోదాదేవి కళ్యాణం, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, నాటక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

చాయాదేవిని సన్మానిస్తున్న ఇన్‌చార్జి డీఈవో

ధర్మారం,జనవరి 4: తరగతి గదిలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని జిల్లా ఇన్చార్జి విద్యాధికారి హన్మంతు అన్నారు. ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్, ఇన్చార్జి ఎంఈవో ఛాయాదేవి ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా శనివారం వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఛాయాదేవిని హెచ్ఎంలు, పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. శాయంపేట పీఎస్ హెచ్ఎం జాడి శ్రీనివాస్ ఛాయాదేవిపై గానం చేసిన ఆడియోను విడుదల చేశారు. హెచ్ఎంఎల్ మాలతీలత, తహసీల్దార్ ఎండీ ఆరిఫొద్దీన్, మండల నోడల్ ఆఫీసర్ పోతు ప్రభాకర్, కుమార్, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

మూడు నెలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

సుల్తానాబాద్: రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీహర్ష, ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, జనవరి 4 : పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను మూడు నెలల్లో పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సుల్తానాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుతో కలిసి కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రోడ్డు విస్తరణ, డ్రైనేజీ పనులను మూడు నెలల కాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరినందుకు నూతన భవనం మంజూరైందన్నారు. ప్రస్తుతం విద్యార్థులను అనువైన మరో భవనానికి తరలించి పాత భవనం తొలగింపు పనులను ప్రారంభించాలన్నారు. పట్టణంలోని పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రోడ్డు వెడల్పునకు సహకరించిన ఇండ్ల యాజమానులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమతకృష్ణ, ఎంవో దివ్యాదర్శన్ రావు, నాయకులు, కౌన్సిలర్లు తదితరులున్నారు.

పట్టణాన్ని శుభ్రంగా ఉంచాలి

సుల్తానాబాద్‌ను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. సుల్తానాబాద్ మున్సిపల్ పనితీరుపై శనివారం సమీక్ష నిర్వహించారు. పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యమివ్వాలన్నారు. పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే 97 శాతం పూర్తయ్యిందన్నారు. అనంతరం పట్టణంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలను పరిశీలించారు. తరగతి గదుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. నూతనంగా డంప్ యార్డు ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. కాట్నపల్లి జీపీలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తనిఖీ చేశారు. నర్సరీని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎంపీడీవో దివ్యాదర్శన్‌రావు ఉన్నారు.

పంటలకు సాగునీరు అందిస్తాం

జూలపల్లి, జనవరి 4 : యాసంగి పంటలు ఎండిపోకుండా సమృద్ధిగా సాగునీరు అందించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు స్పష్టం చేశారు. పెద్దాపూర్ లోని పెద్దచెరువు నీటి నిల్వలు, తూములు, మత్తళ్లను ఎమ్మెల్యే స్థానిక రైతులతో కలిసి శనివారం పరిశీలించారు. చొప్పదండి మండలం రేవెల్లి వద్ద కాకతీయ కెనాల్ నుంచి ఎస్సారెస్పీ డీ-83 ప్రధాన కాల్వ ద్వారా పెద్ద చెరువు నింపి హుస్సేనిమియా వాగు ద్వారా పంటలకు సాగునీరు విడుదల చేస్తామని వెల్లడించారు. ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు, ఏఎంసీ చైర్మన్ గండు సంజీవ్, వైస్ చైర్మన్ కొమ్మ పోశాలు ఉనారు

పెద్దపల్లి రూరల్, జనవరి 4: కాపులపల్లిలో రోడ్డ నిర్మాణపనులకు ఎమ్మెల్యే విజయరమణారావు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. పెద్దపల్లి ఏఎంసీ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప సురేందర్, పెద్దపల్లి సింగిల్ విండో చైర్మన్ మాదిరెడ్డి నర్సింహారెడ్డి ఉన్నారు.

జిల్లా దవాఖాన సేవలు వినియోగించుకోవాలి

పెద్దపల్లి, జనవరి4: పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ దవాఖాన వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. గత నెల అందించిన వైద్య సేవల వివరాలను కలెక్టర్ శనివారం వెల్లడించారు. గత నెలలో జిల్లా దవాఖానలో జనరల్ మెడిసిన్ విభాగంలో 7, 695 ఔట్ పేషెంట్లు, 838 మంది ఇన్ పేషెంట్లు సేవలు పొందారని తెలిపారు. 113 మందికి కంటి , 55 మందికి ఆర్థోపెడిక్, 33 మందికి జనరల్ శస్త్ర చికిత్సలు చేసినట్లు చెప్పారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో పిల్లల విభాగంలో 2, 669 మంది ఔట్ పేషెంట్లు, 291 మంది ఇన్ పేషెంట్లు సేవలు పొందారన్నారు. గత నెలలో 192 ప్రసవాలు చేశారని వెల్లడించారు. రోగులకు సంపూర్ణ వైద్య సేవలు అందించినందుకు గాను జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ శ్రీధర్, డాక్టర్ల బృందానికి అభినందనలు తెలిపారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష వైద్యాధికారులకు సూచించారు. గోదావరిఖని జనరల్ హాస్పిటల్ నిర్వహణపై శనివారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశమై మాట్లాడారు. హాస్పిటల్‌లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా జనరేటర్, పేయింగ్ రూమ్స్, ఏఆర్‌టీ సెంటర్, ప్రసూతి ఇంటెన్సివ్ కేర్ యూనిట్ మంజూరు చేశామని తెలిపారు. వీటిని త్వరలో అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని చెప్పారు. సింగరేణి మెడికల్ కళాశాల నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు. సమావేశంలో డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న కుమారి, డీసీహెచ్ఎస్ కే శ్రీధర్, గోదావరిఖని జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ దయాల్ సింగ్, సింగరేణి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, అధికారులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు బాడీ ఫ్రీజర్లు బయటకు...

బాడీ ఫ్రీజర్లకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

- 'నమస్తే తెలంగాణ' ఎఫెక్ట్...
- సామాన్య కుటుంబాలకు ఊరట...

కోల్‌సిటీ, జనవరి 4: రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి ఎట్టకేలకు బాడీ ఫ్రీజర్లు బయటకు వచ్చాయి. నమస్తే తెలంగాణ దినపత్రికలో ఇటీవల 'మూలన పడేసిన బాడీ ఫ్రీజర్లు' శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. గత బీఆర్ఎస్ హయాంలో సామాన్య ప్రజల సౌకర్యార్థం సుమారు రూ.4 లక్షలు వెచ్చించి మూడు బ్రాడీ ఫ్రీజర్లు కొనుగోలు చేశారు. వీటిని ఏడాది పాటు ప్రజలకు ఉచితంగా పంపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మరమ్మతుల పేరిట వీటిని మూలకు పడేశారు. దీంతో ఎవరైనా దురదృష్టవశాత్తు చనిపోతే బాడీ ఫ్రీజర్లు లేక సామాన్య కుటుంబాలపై ఆర్థిక భారం పడుతున్నది. ఈ పరిస్థితులను ఉటంకిస్తూ నమస్తే తెలంగాణ దినపత్రికలో వచ్చిన ప్రత్యేక కథనంతో ఎట్టకేలకు వాటికి మోక్షం లభించింది. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కార్పొరేషన్ కమిషనర్ జే అరుణ శ్రీ ఆ బాడీ ఫ్రీజర్లను వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. బాడీ ఫ్రీజర్లు అవసరమైన వారు ఆధార్, రేషన్ కార్డు, చిరునామా తదితర వివరాలు సమర్పించి ఉచితంగా తీసుకవెళ్లవచ్చని కమిషనర్ అరుణ శ్రీ తెలిపారు. ఈ సేవల కోసం సెల్ 9603666444, టోల్ ఫ్రీ నం.18004257062లో సంప్రదించాలని సూచించారు.

నేడు సంతకాల సేకరణ

ధర్మారం,జనవరి4: దొంగతుర్తి గ్రామాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సంతకాల సేకరణ చేపట్టనున్నట్లు మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకుడు దాడి సదయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త మండలం ఏర్పాటుపై ఇప్పటికే వివిధ గ్రామాల ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి తీర్మానాలు చేశామని పేర్కొన్నారు. 2016 జూలై 2న కొత్త మండలం ఏర్పాటు చేయాలని అప్పటి పంచాయతీ పాలక వర్గం తీర్మానం చేసిందని గుర్తు చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సంతకాలు సేకరణ చేపట్టి సోమవారం కలెక్టర్‌తో పాటు మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు వినతి పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. సంతకాల సేకరణకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఎస్ఆర్‌టీఆర్ఐ చైర్మన్‌గా నారా కిషోర్ రెడ్డి

నారా కోషోర్ రెడ్డి

ధర్మారం,జనవరి4: పంచాయతీ రాజ్ రూరల్ డిపార్ట్‌మెంట్‌కు అనుబంధంగా ఉన్న శ్రీరామానంద తీర్థ రూరల్ ఇనిస్టిట్యూట్ (ఎస్ఆర్‌టీఆర్ఐ)చైర్మన్‌గా ధర్మారం మండల కేంద్రానికి చెందిన ప్రొఫెసర్ నార కిషోర్ రెడ్డి నియమితులయ్యారు. కిషోర్ రెడ్డి గతంలో ఇదే సంస్థలో డైరెక్టర్‌గా పని చేసి గత నెల 31న ఉద్యోగ విరమణ చేశారు. కిషోర్ రెడ్డిని అదే సంస్థకు చైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి లోకేష్ కుమార్ డీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు. ఎస్ఆర్‌టీఆర్ఐ చైర్మన్‌గా తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలకు కిషోర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కిషోర్ రెడ్డి నియామకంపై మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు.

పూర్వ విద్యార్థుల ఔదార్యం

ఓదెల, జనవరి 4: కొలనూర్ జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థులు ఓ పేదింటి ఆడబిడ్డ చదువుకు సాయం అందించి తమ ఓదార్యాన్ని చాటుకున్నారు. కొలనూర్ హైస్కూల్‌లో పదో తరగతి వరకు చదివిన కొల్లూరి నందినికి రూ.20వేలు పూర్వ విద్యార్థుల వేదిక శనివారం అందించింది. నందిని తండ్రి ఓదెలు ఆమె 5నెలల వయసులోనే మృతి చెందాడు. తల్లి స్వరూప కరీంనగర్‌కు వెళ్లి కూలీ పనులు చేస్తూ ఇద్దరు కూతుళ్లను పోషిస్తున్నది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి పూర్వ విద్యార్థులు సాయం అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల వేదిక బాధ్యులు ఎన్‌టీపీసీ రిటైర్డ్ ఉద్యోగి జీగురు అయిలయ్య, ఆర్‌పీఎఫ్ సీఐ కొడురుపాక రాజేంద్రప్రసాద్, ఎంఈవోలు రమేశ్, రాజయ్య, ఉపాధ్యాయ సంఘం నాయకుడు కృష్ణమూర్తి, హెచ్ఎంలు నిట్టూరి యేసుదాస్, లక్ష్మణస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

అంతర్గాం, జనవరి 4: మండలంలో చేపట్టిన, జరగాల్సిన పలు అభివృద్ధి పనులపై మండల స్థాయి అధికారులు సమీక్షించారు. ఈ మేరకు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశమయ్యారు. మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే, పారిశుధ్య పనులు, నర్సరీలు, డంప్ యార్డులు, చెత్త సేకరణ తదితర పనులపై మండల ప్రత్యేక అధికారి వివరాలు సేకరించారు. తహసీల్దార్, ఎంపీడీవోతో పాటు వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఆధునీకరణకు ఏర్పాట్లు

కోల్‌సిటీ, జనవరి 4: రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ఆధునీకరించి, అక్కడ ఐలాండ్ ఏర్పాటుకు నగర పాలక అధికారులు పరిశీలన చేశారు. ఆలిండియా అంబేద్కర్ సంఘం నాయకులు శనివారం కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి కొత్త హంగులు, ఐలాండ్ ఏర్పాటు అంశంపై చర్చించారు. రోడ్డు వెడల్పు కారణంగా విగ్రహాన్ని కొద్దిగా వెనక్కి జరిపి, ఐలాండ్ ఫౌంటెన్‌తోపాటు నూతన హంగులతో ఆధునీకరించనున్నట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన బల్దియా ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, టౌన్‌ప్లానింగ్ అధికారి నవీన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ వివిధ సంఘాల నాయకులు మామిడిపల్లి బాపయ్య, బొంకూరి మధు, కొంకటి లక్ష్మణ్, మైస రాజేశ్, సతీశ్, బత్తుల శంకర్, ఇరుగురాళ్ల కృష్ణయ్య, మాతంగి సునీత, రమేశ్ బాబు, మద్దెల దినేశ్, బొందయ్య, శశిభూషణ్, రామస్వామి, మహేందర్, అశోక్ ఉన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి

కోల్‌సిటీ, జనవరి 4: నగరంలోని లక్ష్మీనగర్, కల్యాణ్‌నగర్ తదితర వ్యాపార కూడళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కమిషనర్ జే.అరుణ శ్రీ సూచించారు. నగరంలోని పలు డివిజన్లలో శనివారం ఆమె పర్యటించారు. వ్యాపార కూడళ్లలో అభివృద్ధి పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. మల్కాపూర్‌లోని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ భవనాన్ని సందర్శించారు. ఆమె వెంట నగర పాలక సంస్థ ఎస్ఈ శివానంద్, అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, ఈఈ రామన్ ఉన్నారు.

రోడ్డు భద్రతా వారోత్సవాలు

జ్యోతినగర్, జనవరి 4: రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ఎన్టీపీసీలోని విశ్వభారతి పాఠశాలలో శనివారం రామగుండం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కే సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగంపై విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలపై సూచికల బోర్డుల ప్రదర్శనలతో అవగాహన కల్పించారు. ఇక్కడ హెచ్ఎం తిరుపతిగౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, అదనపు మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్స్ సీహెచ్ ప్రదీప్ సాగర్, సీహెచ్ నిఖిల్ కుమార్‌రెడ్డి, గోదావరిఖని ట్రాఫిక్ ఎస్ఐ జీ హరిశేఖర్, విద్యార్థులు ఉన్నారు.

నగల వ్యాపారులతో సమావేశం

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 4: గోదావరిఖనిలోని నగల వ్యాపారులతో వన్ సీఐ ఇంద్రసేనారెడ్డి శనివారం సమావేశమయ్యారు. నగరంలోని లక్ష్మీనగర్ స్వతంత్ర చౌక్‌లో యాజమానులతో పోలీసులు సమావేశమయ్యారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి, పలు సూచనలు చేశారు. ఇటీవల బంగారం దుకాణాదారులకు సైబర్ నేరస్తుల నుంచి వచ్చిన ఫేక్ ఫోన్‌కాల్స్‌పై ఆరా తీశారు. స్వర్ణకారులు ఫేక్‌కాల్స్ వివరాలను వెల్లండించారు.

వివాహిత ఆత్మహత్య

సుల్తానాబాద్, జనవరి 4: ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఓ కుటుంబాన్ని అప్పు ఇచ్చిన వ్యక్తి డబ్బుల కోసం వేధించడంతో ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్నది. ఈ సంఘటన శనివారం సుల్తానాబాద్‌లో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన చిలగాని సత్యనారాయణ భార్య భారతి(58) ఇద్దరు కుమారులతో కలిసి జీవనం సాగిస్తున్నారు. వ్యాపారంలో నష్టం రావడంతో అప్పులు పెరిగాయి. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆ కుటుంబం వారి ఇంటిని ఇటీవలే అమ్మినట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకొని బాకీ ఇచ్చిన వారు ఇంటికి వచ్చి డబ్బుల కోసం వేధిస్తున్నారు. దీంతో మనస్తాపం చెందిన భారతి శనివారం తెల్లవారు జామున గాంధీనగర్‌లో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భర్త సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

గౌరెడ్డిపేటలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్

పెద్దపల్లి రూరల్, జనవరి 4: గౌరెడ్డిపేటలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిలింగ్ చేసే యూనిట్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు శనివారం గౌరెడ్డిపేట శివారులోని ప్రభుత్వ భూమిని డీఆర్డీవో శనివారం పరిశీలించారు. ఆమె వెంట ఎస్‌బీఎం కో ఆర్డినేటర్ రాఘవులు, కార్యదర్శులు తూముల రవీందర్, చాతరాజు తిరుపతి, ఉపాధి హామీఫీల్డ్ అసిస్టెంట్ కట్కూరి సంపత్, సిబ్బంది గుండేటి ప్రభాకర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

టౌన్ ప్లానింగ్ అధికారుల్లో కదలిక

- 'నమస్తే' కథనంతో 25,26 డివిజన్లలో నిర్మాణాల పరిశీలన
- చర్యలకు వెనుకాడుతున్నట్లు ఆరోపణలు

కోల్‌సిటీ, జనవరి 4: నగరంలోని 25, 26 డివిజన్ల పరిధిలోని సాధన నగర్, పద్మావతి కాలనీలో కొద్ది రోజులుగా సాగుతున్న నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా ఉండడం, స్థానికుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంపై ఈనెల 2న నమస్తే తెలంగాణ దిన పత్రికలో 'నిబంధనలు గాలికి... నిర్మాణాలు ఇష్టానురీతి' శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి టౌన్ ప్లానింగ్ అధికారుల్లో కదలిక మొదలైంది. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కమిషనర్ అరుణ శ్రీ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం 25వ డివిజన్ పరిధిలోని పలు నిర్మాణాలను పరిశీలించారు. తొలుత కార్యాలయం నుంచి తీసుకున్న అనుమతులు, ఇక్కడ జరుగుతున్న నిర్మాణాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ అధికారి ఒకరు చెప్పారు. ఇదిలా ఉండగా అధికారులు కావాలనే తాత్సారం చేస్తున్నారని, మరోవైపు నిర్మాణాలు వేగవంతంగా పూర్తవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

రాణాపూర్‌కు అధికారులు

పాలకుర్తి, జనవరి4: రాణాపూర్‌లో ఈతచెట్ల ప్రాంతాన్ని ఎన్టీపీసీ, రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులు శనివారం సందర్శించారు. గత వారం నుంచి రాణాపూర్, కన్నాల, లక్ష్మీపూర్ గ్రామాలకు చెందిన గీత కార్మికులు తాము ఉపాధి కోల్పోయామని ఆందోళన చేస్తున్న విషయమై అధికారులు విచారణ చేపట్టారు. ఎన్టీపీసీ యాజమాన్యం రిజర్వాయర్ విస్తరణలో భాగంగా, చుట్టుపక్క గ్రామాలకు చెందిన తాటి, ఈత వనాలను తొలగించడం మూలంగా ఉపాధి కోల్పోతున్నామని, సుమారు 300 కుటుంబాలు ఆందోళ చేస్తున్నాయి. ఈ విషయమై కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, పాలకుర్తి తహసీల్దార్ జ్యోతి. ఎక్సైజ్ సీఐ మహిపాల్‌రెడ్డి, ఎన్టీపీసీ అధికారులు గీత కార్మికులతో మాట్లాడారు. ఎన్టీపీసీ యజమాన్యం స్పందించి, తమకు వేరే ప్రాంతంలో తాటి, ఈత చెట్ల పెంపకం చేపట్టాలని, తమ కుటుంబాలకు ఎన్టీపీసీలో ఉద్యోగావకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మంథని, జనవరి 4: మంథనికి చెందిన జేకేఏ షోటోకాన్ కరాటే అకాడమీ క్రీడాకారులు ప్రతిభ చూపి పతకాలు సాధించారు. గత నెల 31 నుంచి ఈ నెల 1,2,3 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఇన్‌స్ట్రక్టర్ కొండ్ర నాగరాజు ఆధ్వర్యంలో క్రీడాకారులు పెడిపాటి బాబీవర్మ, దుల్గచ్ దేవాన్ష్ పతకాలు సాధించారు. రూ. 15వేల నగదు ప్రోత్సాహకాలు అందుకున్నారు. వీరిని సౌత్ జోన్ ఇన్‌చార్జి రాపోలు సుదర్శన్, ఇండియా కోచ్ కీర్తన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, కియో రాష్ట్ర ట్రెజరర్ మల్యాల రామస్వామి, ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరీ కొముర్రోజు శ్రీనివాస్, శంకర్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్లో గత నెల 29, 30, 31వ తేదీల్లో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంథనికి చెందిన జపాన్ షిటోరియా కరాటే అకాడమీ క్రీడాకారిణి మెట్టు హాసినీ గోల్డ్ మెడల్ సాధించింది. కటా విభాగంలో గోల్డ్, కుమితే విభాగంలో వెండి పతకం సాధించినట్లు కరాటే ఇన్‌స్ట్రక్టర్ కావేటి సమ్మయ్య తెలిపారు. హాసినిని జపాన్ షిటోరియు కరాటే జాతీయ ఉపాధ్యక్షుడు పాలకుర్తి పాపయ్య, రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షుడు గుంటుపల్లి సమ్మయ్య, కాయ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్, ప్రసన్న, ఇన్‌స్ట్రక్టర్స్ నాగెల్లి రాకేశ్, కావేటి శివ, గణేష్, జడగల శివాని అభినందించారు.

మట్టి అక్రమంగా త